జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం 28, అక్టోబర్ 2025
www.prajajyothinews.com

### బండ్లగూడ జాగీర్ లో చాట్ పూజ వేడుకలో పాల్గొన్న
## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్, అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి) ఉత్తర్ రాష్ట్ర ప్రాంతాలైన ఉత్తరప్రదేశ్, బీహార్, జార?ండ్ రాష్ట్ర ప్రజలు కార్తీక మాసంలో నిర్వహించే పూజా వేడుకల్లో రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాకీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధంగూడ, హైదర్షాకోట్ రాజేంద్రనగర్ ,పత్తి కుంట వద్ద సోమవారం జరిగిన చాట్ పూజలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చాట్ పూ

వివరాలు 2లో..



### జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్...
# గెలుపే లక్ష్యం

శేరిలింగంపల్లి, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు లక్ష్యంగా బేగంపేటలోని హోటల్ ద ప్లాజాలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రివర్గ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ,ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితర శాసనసభ్యుల సమక్షంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశంలో పంజాగు ట్ట కార్పొరేటర్,కార్పొరేటర్లు బాబా ఫాసియుద్దీన్,సీఎన్ రెడ్డి,అల్విన్ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్,మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్

2లో..

## ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్



సికింద్రాబాద్, అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి): సోమవారం బన్సీలాల్‌పేట డివిజన్‌లోని జబ్బార్ కాంప్లెక్స్ వద్ద ఆటో నడిపి ఆటో డ్రైవర్ల సమస్యలను ఆయన స్వయంగా తెలుసుకున్నారు. ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న కష్టాలను విన్న తలసాని మాట్లాడుతూ, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు కేవలం ఓట్లు కోసం చేసిన మాయ మాటలుగా మారాయి" అని విమర్శించారు. రాష్ట్రంలో లక్షలాది మంది ఆటో డ్రైవర్లు కుటుంబాలను పోషించుకుంటూ కష్టాల్లో ఉన్నప్పటికీ, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం

2లో..

## అర్హులంతా సంక్షేమ పథకాల లబ్ధి పొందాలి

- ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

- కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

4లో..






## జిల్లాలో ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం పెంచేలా చర్యలు తీసుకోవాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి): జిల్లాలో ఉద్యాన పంటల సాగు విస్తరణ లక్ష్యాలను సాధించి, రైతుల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో అయి ల్ ఫామ్ సాగు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల ఆదాయం పెరిగేలా

7లో..

# ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్



**సికింద్రాబాద్, అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి):** సోమవారం బన్సీలాల్‌పేట డివిజన్‌లోని జబ్బార్ కాంప్లెక్స్ వద్ద ఆటో నడిపి ఆటో డ్రైవర్ల సమస్యలను ఆయన స్వయంగా తెలుసుకున్నారు. ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న కష్టాలను విన్న తలసాని మాట్లాడుతూ, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు కేవలం ఓట్ల కోసం చేసిన మాయ మాటలుగా మారాయి" అని విమర్శించారు. రాష్ట్రంలో లక్షలాది మంది ఆటో డ్రైవర్లు కుటుంబాలను పోషించుకుంటూ కష్టాల్లో ఉన్నప్పటికీ, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి ?12,000 ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పి, రెండు సంవత్సరాలు గడిచినా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని తలసాని ధ్వజమెత్తారు. రెండు సంవత్సరాల బకాయిగా ?24,000 తక్షణమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అదే సమయంలో, ప్రభుత్వ వేధింపుల వల్ల ఇప్పటివరకు 161 మంది ఆటో డ్రైవర్లు ప్రాణాలు కోల్పోయారని ఆయన వెల్లడించారు. "రోజువారీ ఆదాయం తగ్గి కుటుంబాలను పోషించలేని పరిస్థితి వచ్చినా, ప్రభుత్వం ఇష్టానుసారంగా జరిమానాలు విధిస్తూ డ్రైవర్లను వేధిస్తోంది" అని తలసాని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉన్నారని గుర్తు చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ?2,500, పెన్షన్‌ను ?4,000కు పెంచుతామని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకపోతే ఆటో డ్రైవర్ల కుటుంబాల ఆవేదన కాంగ్రెస్‌ను కుదిపేస్తుందని హెచ్చరించిన తలసాని, లక్ష ఆటోలతో భారీ ప్రదర్శన చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఆటో డ్రైవర్లకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుర్మ హేమలత, పద్మారావు నగర్ బీఆర్ఎస్ ఇంచార్జీ గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్‌పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ప్రేమ్, లక్ష్మీపతి, సురేష్, కుమార్ యాదవ్, అబ్బాస్, ఆటో యూనియన్ అధ్యక్షుడు విజయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్ల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్

**- ఆటోలో ప్రయాణించి డ్రైవర్లను పలకరించిన నేతలు...**





**బోయిన్పల్లి, అక్టోబర్ 27. (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు ఎదుర్కొం ఓటున్న సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఓల్డ్ బోయిన్ పల్లి 119వ డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ సోమ వారం ఆటో లో ప్రయాణించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక (బై ఎలక్షన్) నేపథ్యంలో, ప్రజా సమస్యల అధ్యయనంలో భాగంగా వారు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎర్రగడ్డలోని గోకుల్ థియేటర్ నుండి సుల్తాన్ నగర్‌లోని ఫ్రెండ్స్ పాయింట్ హోటల్ వరకు వారు ఆటోలో ప్రయాణించారు. ఈ ప్రయాణంలో నేతాజీ నగర్, శంకర్ లాల్ నగర్ వంటి ప్రాంతాలను చుట్టి వచ్చారు. ఆటో డ్రైవర్లతో నేరుగా మాట్లాడి, వారి జీవనోపాధి, సమస్యలు, ప్రభుత్వం నుండి వారు ఆశిస్తున్న సహాయం గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఎజాజ్, డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, సెక్రెటరీ హరినాథ్ తో పాటు డివిజన్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ గెలుపే లక్ష్యం

**- శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**





**శేరిలింగంపల్లి, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు లక్ష్యంగా బేగంపేటలోని హెూటల్ ద ప్లాజాలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రివర్గ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ,ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితర శాసనసభ్యుల సమక్షంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశంలో పంజాగుట్ట కార్పొరేటర్,కార్పొరేటర్లు బాబా ఫాసియుద్దీన్,సీఎన్ రెడ్డి,అల్విన్ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్,మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలు, ఎత్తుగడలు, కార్యాచరణకు సంబంధించి సమావేశంలో చర్చించుకున్నట్లు తెలిపారు. విద్యావంతుడు, యువతలో మంచి పేరు ఉన్న వ్యక్తి,జూబ్లీహిల్స్ నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నిలబెట్టే సత్తా ఉన్న నవీన్ యాదవ్ ని గెలుపుంచుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.

# బండ్లగూడ జాగీర్ లో చాట్ పూజ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి)** ఉత్తర్ రాష్ట్ర ప్రాంతాలైన ఉత్తరప్రదేశ్, బీహార్, జార?ండ్ రాష్ట్ర ప్రజలు కార్తీక మాసంలో నిర్వహించే పూజా వేడుకల్లో రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాకీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధంగూడ, హైదర్షాకోట్ రాజేంద్రనగర్ ,పత్తి కుంట వద్ద సోమవారం జరిగిన చాట్ పూజలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చాట్ పూజ విశిష్టతను వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉత్తర రాష్ట్ర ప్రజలు చేసుకునే అతి పవిత్రమైన చాట్ పూజలో తాను పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రపంచానికి వెలుగు ప్రసాదించే ఆ సూర్యభగవానున్ని ప్రార్థించడమే చాట్ పూజ ప్రత్యేకత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, చెట్ పూజ కార్యక్రమాలు తదితరులు పాల్గొన్నారు.



# సూర్యగిరి ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలి

**కొలువుదీరిన సురేఖరి ఎల్లమ్మ ఆలయ నూతన పాలకవర్గం**

**ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా రోడ్డు పనులు**

**చెరువులో పెరిగిన గుర్రపు డెక్కను త్వరలో తొలగించే ఏర్పాట్లు**

**మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి**



**మహేశ్వరం, అక్టోబర్ 27, (ప్రజా జ్యోతి)** శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. సామాజిక ధృక్పథంతో అన్ని వర్గాల వారికి ఆలయ కమిటీలో ప్రాధాన్యత కల్పించామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల శ్రీ సూర్యగిరి ఎల్లమ్మతల్లి ఆలయ కమిటీ పాలకవర్గం కొలువుదీరింది. గుడి శాశ్వత ఛైర్మన్ రెడ్డిగళ్ల రత్నం సహా ఆరుగురు కమిటి సభ్యులు గొనేమోని బాలరాజ్, తొండేటి గోవర్ధన్ రెడ్డి, పటోళ్ల అర్జున్, ఎరుకల శ్రీలత, మద్దుల చంద్రశేఖర్ రెడ్డి, కొటగళ్ల పల్లవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేఎల్ఆర్ పాలకవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయానికి మంచి పేరు, అభివృద్ధి, ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. నిజాయితీ, ధైవభక్తితో పని చేసి ప్రతీ భక్తుడికి ఇబ్బందులు లేకుండా అమ్మవారి దర్శనభాగ్యం కలిగేలా చూడాలన్నారు. సూర్యగిరి ఎల్లమ్మ దేవాలయానికి వచ్చే రోడ్డు పూర్తిగా నీటిలో మునిగిపోవడం వల్ల భక్తులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని అందుకోసం చెరువు ఆలుగు నుండి నీళ్లు త్వరగా పోవడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందని ఒకటి రెండు రోజుల్లో నీరు పూర్తిగా తగ్గిన తర్వాత రోడ్డు పనులు చేపట్టడం జరుగుతుందని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోడ్డు పనులు జరుగుతాయని అన్నారు. అలాగ చెరువులో పెరిగిన గుర్రపు డెక్క ను తొలగించాలని హెచ్ఎండిఏ అధికారులతో మాట్లాడడం జరిగి ందన్నారు. దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తూ ఆలయ



అభివృద్ధికి నూతన కమిటీతోపాటు చైర్మన్ అందరు కృషి చేయాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న నేను అందరికీ అండగా ఉంటానని కేఎల్ఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మోహన్‌రావు, దేవాదాయశాఖ అధికారి ప్రణీత్ సహా డైరెక్టర్ల కుటుంబసభ్యులు,కాంగ్రెస్ నేతలు అధిక సంఖ్యలో పాల్గొని సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు తీసుకున్నారు.

# పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించేందుకు కృషి

**-మైలార్దేవుపల్లి కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**మైలార్దేవుపల్లి లోని ప్రభుత్వ పాఠశాలను పరిశీలన మధ్యాహ్నం భోజన ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**





**రాజేంద్రనగర్, అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి)** పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని మైలార్దేవుపల్లి కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని మైలార్దేవుపల్లి విలేజ్ లోని ప్రభుత్వ స్కూల్ లో అభివృద్ధి పనులలో భాగంగా మౌలిక సదుపాయాలు ప్రహరీ గోడ నిర్మాణం కోరకు సోమవారం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు త్రాగునీరు వాష్రూమ్స్, వసతులను అధికారులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందన్నారు. అదేవిధంగా స్కూల్లోలోని ఉపాధ్యాయులు విద్యార్థులతో మాట్లాడి ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నాయో వారిని అడిగి తెలుసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులకు కావలసిన పౌష్టిక ఆహారం మరియు సంబంధించిన క్రీడా ప్రాంగణం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగిందని, వీలైనంత త్వరగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో కలిసి మాట్లాడి అవసరమైతే కలెక్టర్ తో చర్చించి, స్పెషల్ ఫండ్ రిలీజ్ చేయించి అన్ని విధాలుగా పాఠశాల రూపురేఖలు మార్చే విధంగా స్కూల్ రూపకల్పనకు సంబంధించిన ప్రతి పనులు ప్రారంభమయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జవహర్లాల్, ఉపాధ్యాయులు, జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, జిహెచ్ఎంసి జవాన్ శేఖర్, సంగీత, శేఖర్,నాయకులు మన్మోహన్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి చిన్న సోమ గణేష్, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పురుషుల ఖో - ఖో శిక్షణ శిబిరం ప్రారంభం



**శామీర్ పేట్, అక్టోబర్ 27,(ప్రజాజ్యోతి)** తుంకుంట మున్సిపాలిటీ పరిధిలోని జడ్.పి. హై స్కూల్ గ్రౌండ్ లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పురుషుల ఖో – ఖో శిక్షణ శిబిరం జిల్లా ఖో – ఖో సంఘం ఉపాధ్యక్షుడు గుర్రం సత్తిరెడ్డి , సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి లోని ఇండియా మిషన్ సెకండరీ స్కూల్ గ్రౌండ్ లో వచ్చేనెల 6వ తేదీ నుండి 9 వరకు జరిగేటటువంటి 58 వ రాష్ట్రస్థాయి సీనియర్ ఖో – ఖో పాల్గొనేటటువంటి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పురుషుల జట్టుకు 10 రోజులపాటు శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిక్షణా శిబిరంలో పాల్గొన్నటువంటి క్రీడాకారులు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. క్రీడాకారులకు అన్ని రకాల సౌకర్యాలు సమకూర్చినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఖో – ఖో సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, శిక్షణ శిబిరం ఇంచార్జ్ వినోద్ కుమార్, సందీప్ గౌడ్, సోమేశ్ యాదవ్, రఘు వర్ధన్ గౌడ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవ వేడుకలు

**-దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలోను ఐక్యతా పాద యాత్రలు**







**శేరిలింగంపల్లి, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి)**: సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవ వేడుకలలో భాగంగా జిల్లా స్థాయిలో నిర్వహించే ఐక్యతా పాద యాత్రల పై సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి,జిల్లా యువజన అధికారి ఐసయ్య తో కలిసి పాత్రికేయులతో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ సహాకారలత ో,కేంద్ర ప్రభుత్వం యువజన వ్యవహారాలు,క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మేరా యువ భారత్,జాతీయ సేవ పథకం శాఖల ద్వారా,సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవ వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మాకంగా, ఘనంగా మును పెన్నడు నిర్వహించని విధ ంగా యువతను భాగస్వామ్యం చేస్తు,భవిష్యత తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచేలా పలు కార్యక్రమలను నిర్వహించుటకు ప్రణాళిక రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ వినూత్న కార్యక్రమం ద్వార మన దేశ స్వాతంత్ర్యం, పునర్నిర్మాణంలో భాగస్వామ్యులైన త్యాగ ధనులను స్మరించుకుంటూ,యువతలో ఐక్యతా భావం మరింత బలోపేతం చెయ్యడం లక్ష్యంగా భారత దేశ ప్రధాని నరేంద్ర మోడి వికసిత్ భారత్" ఆలోచనలకు అనుగ ుణంగా రూపొందించబడిన ఈ కార్యక్రమం ద్వార భారత జాతి నిర్మాణంలో శ్రమించిన జాతీయ నాయకులకు ఘన నివాళి అర్పించనుంది. దేశవ్యాప్తంగా గల యువతీ యువకులు మై భారత్ ప్రభుత్వ వెబ్సైట్ లో తమ వివరాలు నమోదు చేసుకొని ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్, పార్లమెంట్ సభ్యులు, శాసన సభ సభ్యులు, జిల్లా మంత్రి అందరి భాగస్వామ్యంతో ప్రతి పార్లమెంట్ నియోజక వర్గంలో లోకసభ, పార్లమెంట్ సభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొని ఐక్యతా పాదయాత్ర నిర్వహించనున్నారని. ప్రతి పాదయాత్ర 8 నుంచి 10 కి.మీ సాగేలా ప్రణాళిక రూపొందించి అక్టోబర్ 31 నుంచి నవంబర్ 25 మధ్య నిర్వహించనున్నారు. రంగారెడ్డి జిల్లాలో రెండు విడుతలు పాదయాత్రలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు . ఇందులో జిల్లా కలెక్టర్, అధికారులు,క్రీడకారులు,ప్రజాప్రతినిధులు, పాఠశాల/కళాశాల విద్యార్థులు, పౌరులు పాల్గొంటారని తెలిపారు. నవంబర్ 3 నుంచి 20 మధ్య రాష్ట్ర స్థాయిలో ఎంపికలు చేసి,నవంబర్ 21 నుంచి 24 మధ్య అధికారికంగా ప్రకటిస్తారు. నవంబర్ 26న జాతీయ స్థాయి విజేతలను ప్రకటిస్తారు. ఈ పోటీల ద్వారా జాతీయ స్థాయిలో ఎంపికైన 150 మందికి కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడా మంత్రి తో కలిసి జాతీయ ఐక్యతా పాదయాత్రలో పాల్గొనే అవకాశం కల్పిస్తారని, ఈపోటీలలో పాల్గొన్న అందరికి ప్రశంసా పత్రం,మై భారత్ కిట్ అందిస్తారని తెలిపారు. ఈ ప్రెస్ మీట్ లో జిల్లా యువజన అధికారి ఐసయ్య, జిల్లా పౌర సంబంధాల అధికారి పి.సి. వెంకటేశం,జిల్లా స్థాయి కమిటీ సభ్యులు మణిభూషన్ చౌదరి,ఎన్. మల్లారెడ్డి, నరేష్ యాదవ్,గూడూర్ అవినాష్ రెడ్డి,ఆర్.కె పురం సంతోష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తలకొండపల్లిలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**-రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు**

**-ప్రభుత్వం అందించే మద్దతు ధరకే సీసీఐ ద్వారా పత్తి అమ్ముకోవాలి**

**-ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీతా నరసింహా**



**తలకొండపల్లి అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి):** ఆరుగాలం కష్టించి పండించిన పత్తి పంటలకు మద్దతు ధర కల్పించేందుకే ప్రభుత్వం సీసీఐ కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందని ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీతా నరసింహా అన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని శ్రీనివాస మురుగన్ జిన్నింగ్ మిల్లులో సీసీఐ నుంచి పత్తి కొనుగోలు కేంద్రాన్ని తలకొండపల్లి సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్స్,ఏఎంసి మార్కెట్ అధికారులతో కలిసి ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నరసింహా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టించి పండించిన పత్తి పంటలకు మద్దతు ధర కల్పించేందుకే ప్రభుత్వం సీసీఐ కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందని వారు పేర్కొన్నారు. రైతులకు ప్రయోజనం చేకూర్చడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా పని చేస్తుందని అన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని,పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధరను పొందాలని సూచించారు. పత్తికి 8 శాతం తేమ ఉంటే క్వింటాల్ కు రూ. 8110 మద్దతు ధర వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ గట్ల కేశవ రెడ్డి,ఏఎంసీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,ఏఓ రేణుకా చక్రవర్తి,ఏఎంసీ మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్ ఏఎంసి డైరెక్టర్లు అంజయ్య గుప్త,ఎండి అజీమ్,చెర్ల వెంకట్ రెడ్డి,శ్యామ్ సుందర్ రెడ్డి,వస్పుల శ్రీశైలం,కిసాన్ సెల్ నాయకులు విష్ణు గౌడ్,నాయకులు నూకం శేఖర్,అవాంచ శ్రీనివాస్ రెడ్డి,పుట్ట పాండు,బొల్ల యాదగిరి,సీసీఐ అధికారులు,వ్యవసాయ శాఖ అధికారులు,వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# చెట్ పూజా కార్యక్రమంలో పాల్గొన్న పీఏసీ చైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి)**: ఉత్తర భారతీయులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే ఛట్ పూజ సందర్భంగా చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారం చెరువు కట్టపై ఏర్పాటు చేసిన ఛట్ పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... అత్యంత పవిత్రంగా కొలిచే గొప్ప పండుగ ఛట్ పూజ అని, బీహార్, జార?ండ్ మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్గఢ్,చండీగఢ్,గుజరాత్,గయ, రాంచీ,ఢిల్లీ, ముంబై తదితర ప్రాంతాల్లో ప్రముఖంగా కార్తీకమాసంలో జరుపుకునే పూజ ఛట్ పూజ. ఛట్ పూజను దళ ఛట్, ఛతి,సూర్య షష్ఠి అని కూడా అంటారు. మన ప్రాచీన పండుగల్లో ఛట్ పూజ ఒకటి. భూమ్మీద తమకు మనుగడ కల్పిస్తున్న సూర్యభగవానుడికి కృతజ్ఞతలు చెప్పుకుంటూ,ఆయురారోగ్య, ఆనందాలను ప్రసాదించమని ప్రార్థిస్తారు. సూర్యుని ఆరాధించడంవల్ల కుష్టు వంటి దీర్ఘకాలిక వ్యాధులు కూడా నయమౌతాయని నమ్ముతారు. పవిత్ర నదిలో పుణ్యస్నానం చేసి నీటిలో వీలైనంత ఎక్కువ సేపు నిలబడి సూర్యభగవానుని ఆరాధిస్తారు. దీపాలు వెలిగించి పండ్లు, ఫలాలు ప్రసాదంగా సమర్పిస్తారు అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# చేంజ్-మేకర్స్ వరల్డ్ కప్‌లో బోవెన్‌పల్లీ సెయింట్ పీటర్స్ హైస్కూల్ విద్యార్థుల విశిష్ట ప్రతిభ

## జెనీవాలో జరిగే గ్లోబల్ సమ్మిట్‌కు భారతదేశం నలుమూలల నుండి ఎంపికైన 100 మంది విద్యార్థుల్లో 21 మంది హైదరాబాదు నుండి



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి):** బోయిన్‌పల్లీ సెయింట్ పీటర్స్ హైస్కూల్ విద్యార్థులు చేంజ్-మేకర్స్ వరల్డ్ కప్ పోటీలో అద్భుత ప్రతిభ కనబరుస్తూ నగరానికి పేరు తెచ్చారు. జెనీవాలో నవంబర్ మొదటి వారంలో జరగనున్న గ్లోబల్ సమ్మిట్‌కు భారతదేశం నలుమూలల నుండి ఎంపికైన 100 మంది విద్యార్థుల్లో 21 మంది సెయింట్ పీటర్స్ హైస్కూల్ విద్యార్థులే ఇది దేశంలో ఏ ఒక్క పాఠశాల నుండీ అత్యధిక సంఖ్యలో ఎంపికైన విద్యార్థుల బృందం కావడం విశేషం. దక్షిణ భారతదేశం నుండి ఎంపికైన ఏకైక పాఠశాల కూడా ఇదే. ఎంపికైన విద్యార్థులు వ్యక్తిగత విభాగం లో కృపా పారీక్, జట్టు విభాగం లో గంటి సాయి కపిల్ ఆకాశ్ టీమ్ అమృతా మురుగన్,అరవపల్లి వరుణ్,అమృతా లిమ్మా చిన్మయి టీమ్డు-దర్శన,లహర్, వెనిష్కా రియా ఘోష్ టీమ్- నిదా సెహ్రిష్, జెమిమా స్టాన్లీ,సేతు లక్ష్మీ ఎస్. ఈక్షిత రెడ్డి టీమ్- కావ్యశ్రీ వి.ఎస్.పవన్ కుమార్ టీమ్- ఎ.చారుహసిని కె,హరి చరణ్ వి.ఎస్.మధుర్యబీ భువన కృతి గాంధీ టీము సహ్రమ్



సుల్తానా, శ్రేనిక్ మడిశెట్టి ఇది కేవలం సంఖ్యలోనే కాదు,ఉద్దేశ్యంలోనూ ప్రత్యేకమైన విజయం. ఈ చేంజ్‌మేకర్లు భారతదేశాన్ని ధైర్యంగా,బాధ్యతతో ప్రాతినిధ్యం వహిస్తారు,అని టి. ఏ.రెడ్డి,పాఠశాల ప్రతినిధి,ఈ సందర్భంగా తెలిపారు. డా. కె. సువర్ణ, ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ... భారతదేశంలోనే అత్యధిక సంఖ్యలో ఫైనలిస్టులు మా పాఠశాలనుంచి ఎంపిక కావడం గర్వకారణం. గ్లోబల్ ఆలోచనలతో,స్థానికంగా చర్యలు తీసుకునే సామాజిక బాధ్యత గల ఆవిష్కర్తలను పెంచే వేదికగా సెయింట్ పీటర్స్ హైస్కూల్ నిలిచింది,అన్నారు. ఈ కార్యక్రమం ఇటీవల న్యూ ఢిల్లీలో ప్రకటించబడింది. ఈ ప్రయత్నం క్లైమేట్ యాక్షన్, విద్య, మానసిక ఆరోగ్యం, సామాజిక సమానత్వం, టెక్నాలజీ ఫర్ గుడ్ వంటి రంగాల్లో పనిచేస్తున్న భారతదేశంలోని అత్యంత ప్రేరణాత్మక యువ చేంజ్‌మేకర్లను గుర్తిస్తుంది. పోటీ మిషన్ ఆధారిత గేమిఫైడ్ ఫార్మాట్‌లో నిర్వహించబడింది. ఇందులో విద్యార్థులు పాయింట్లు సంపాదించి లీడర్‌బోర్డ్‌లో ముందుకు రావడానికి ఏడుమిషన్లను పూర్తి చేయాల్సి వచ్చింది. వాటిలో ముఖ్యమైనవి లెటర్స్ ఫర్ ఛేంజ్" (అసుస్థిర పద్ధతులను వ్యతిరేకిస్తూ ఓపెన్ లెటర్స్ రాయడం) సర్క్యులారిటీ ఇన్ యాక్షన్ (ఈ-వేస్ట్, పాత దుస్తులను సేకరించి దానం చేయడం ద్వారా రీసైక్లింగ్‌కి ప్రోత్సాహం ఇవ్వడం) వంటివి. జెనీవా సమ్మిట్ ప్రపంచ సమస్యలను పరిష్కరించగల భవిష్యత్ నాయకులను సిద్ధం చేయడమే లక్ష్యంగా ఉంటుంది. ఈ సంవత్సరం ప్రత్యేక దృష్టి గ్రీన్ స్కిల్స్, క్లైమేట్ యాక్షన్ మీద. సెయింట్ పీటర్స్ హైస్కూల్,ప్లాట్‌ఫారమ్ భాగస్వామ్య పాఠశాలగా ఉంది. ఇది స్కిల్ ఇండియా మిషన్‌కు మద్దతు ఇస్తూ విద్యార్థులకు ఉచిత ఆన్‌లైన్ కోర్సులు,సర్టిఫికెట్లు, ప్రాజెక్టులను అందిస్తుంది. ఇవి భవిష్యత్తులో అవసరమైన డిజిటల్,టెక్నికల్ నైపుణ్యాలను పెంపొందించడంలో దోహదపడుతున్నాయి.

# స్కాలర్షిప్ ప్రభుత్వం బిక్ష కాదు విద్యార్థుల హక్కు

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్,ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

## ఏబీవీపీ మహేశ్వరం నగర్ కార్యదర్శి నునవత్ రాజేష్



**మహేశ్వరం, అక్టోబర్ 27,(ప్రజా జ్యోతి)** పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్,ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ మహేశ్వరం నగర్ కార్యదర్శి నునవత్ రాజేష్ అన్నారు. ఎబివిపి మహేశ్వరం శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ మహేశ్వరం నగర్ కార్యదర్శి నునవత్ రాజేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారిన ప్రజల బ్రతుకులు మారడం లేదని గత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సైతం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ మరింత విధ్వంసం చేస్తుందని . పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువు కోసం సంజీవని లాంటి ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ఈ ప్రభుత్వం తూట్లుపొడిచే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు అని. గత మూడు సంవత్సరాలుగా దాదాపు రూ. 8100 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్నా ఈ ప్రభుత్వం నిమ్మకు నీలెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరును ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుంది. రాష్ట్రంలో స్కాలర్షిప్స్, రీయింబర్స్మెంట్ పై ఆధారపడి దాదాపు 15 లక్షల మందికి పైగా విద్యను అభ్యసిస్తున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్షిప్స్ ఇవ్వకుండా. ఫీజు రీయింబర్స్ విడుదల చేయకుండా పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టే కుట్ర చేస్తుంది. పేద విద్యార్థులపై ప్రభుత్వ కుట్రలు ఆపి వెంటనే పెండింగ్లో ఉన్న 7800 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయాలనీ ఏబివిపి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుంది విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ ఫైర్ సేవ శ్రీకాంత్, ద్రుగ , గణేష్, ఏబీవీపీ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సమర్థవంతమైన ప్రజాపాలనే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం

## -మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

## -ఒక్కో మున్సిపాలిటీకి 15 కోట్లు విడుదల

## -మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్



**శామీర్ పేట్, అక్టోబర్ 27,(ప్రజాజ్యోతి)** రాష్ట్రంలో అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజలకు సమర్థవంతమైన ప్రజాపాలన అందించడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమని మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ అన్నారు. సోమవారం శామీర్ పేట్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... మున్సిపాలిటీల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేసిందని అందులో మన ప్రాంతంలో నూతన మున్సిపాలిటీలైన మూడుచింతలపల్లి, అలియాబాద్, లకు ఒక్కో మున్సిపాలిటీకి ప్రత్యేకంగా 15 కోట్ల రూపాయల నిధులు, మొత్తం 30కోట్లు మంజూరు చేసిందనీ, దీంతో పాటు ఎల్లం పేట్ మున్సిపాలిటీకి మరో 15కోట్లు మంజూరు అయ్యాయని అన్నారు. మరింత అభివృద్ధి కోసం మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ ప్రత్యేకంగా మరో 10 కోట్ల రూపాయల నిధులు అదనంగా కేటాయించాలని ముఖ్యమంత్రి కి లేఖ ద్వారా తెలియజేశామన్నారు. కేటాయించిన నిధులతో మున్సిపాలిటీలోని అన్ని సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లుసమావేశం లో వెల్లడించారు. లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించేందుకు కృషి చేస్తామన్నారు. ఇప్పటికే ఆయా వార్డుల్లో మున్సిపాలిటీలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తయి, గృహప్రవేశాలు కూడా చేసుకోవడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనతో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జయకేతనం ఎగరవేయడం ఖాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో అలియాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తునికి రమేష్, మూడుచింతలపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్, సొసైటీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, మాజీ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి, బస్వరెడ్డి, ముద్దం సంజీవ రెడ్డి, తూమ్ వేణుగోపాల్ రావు, బాలకృష్ణ చారి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి తో పేదల ఆరోగ్యానికి భద్రత

## -మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్



**శామీర్ పేట్, అక్టోబర్ 27,(ప్రజాజ్యోతి)** సీఎం సహాయ నిధితో పేదల ఆరోగ్యానికి భద్రత ఉంటుందని, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అన్నారు. తూముకుంట మున్సిపాలిటీ బాబాగూడ గ్రామానికి చెందిన సింగిరెడ్డి రమణమ్మకి రూ. 60 వేలు, అలియాబాద్ మున్సిపాలిటీ యాడారం గ్రామానికి చెందిన సత్యనారాయణకు రూ. 47,500/-వేల ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్, మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, నాయకులు గుర్రం బస్వ రెడ్డి, ముద్దం సంజీవరెడ్డి, తూము వేణుగోపాల్,యాదగిరి,బాలకృష్ణ చారి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కాకి కుమార్ ముదిరాజు ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి

**మహేశ్వరం, అక్టోబర్ 27,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకి కుమార్ ముదిరాజు నూతనంగా ఏర్పాటు చేసుకున్న కాకి కుమార్ ముదిరాజు ఫంక్షన్ హల్ నూతన ప్రారంభోత్సవ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ జంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ కృష్ణా నాయక్, మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, రాజు నాయక్, నడికుడ శివకుమార్, కత్తుల వెంకటేష్, కాకి శివరామకృష్ణ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## కాకి కుమార్ ముదిరాజ్ ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





**మహేశ్వరం, అక్టోబర్ 27, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాకి కుమార్ ముదిరాజ్ తుమ్మలూరు రెవెన్యూ పరిధిలో నూతనంగా నిర్మించిన "కాకి కుమార్ ముదిరాజ్ ఫంక్షన్ హాల్" ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఫంక్షన్ హాల్ ను మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. సబితా ఇంద్రారెడ్డిని కాకి కుమార్ కుటుంబ సభ్యులు శాలువా జ్ఞాపికతో ఘనంగా సకతరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హరిజన బస్తీలో ఎంపీ సొంత నిధులతో బోర్ వెల్ ఏర్పాటు..

### బోర్ వెల్ పనులను ప్రారంభించిన ఏనుగుల తిరుపతి...



**బోయిన్ పల్లి, అక్టోబర్ 27. (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి 119వ డివిజన్ పరిధిలోని హరిజన బస్తీలో స్థానికుల తాగునీటి సమస్య పరిష్కారమైంది. బస్తీ వాసుల సుదీర్ఘ అభ్యర్థన మేరకు ఎంపీ ఈటెల రాజేందర్ సొంత నిధుల నుండి బోర్ వెల్‌ను మంజూరు చేశారు. ఈ మేరకు సోమవారం హరిజన బస్తీలో బోర్ వెల్ వేయించడం జరిగింది. ఈ నూతన బోర్ వెల్ నుండి 3 ఇంచుల మేర నీరు రావడంతో బస్తీ వాసులు, ముఖ్యంగా మహిళా సోదరీమణులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. తాగునీటి సమస్యను తీర్చిన ఎంపీ ఈటెల రాజేందర్‌కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏ.ఈ. శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, బిజెపి సీనియర్ నాయకులు పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఏనుగుల తిరుపతి, సత్యమూర్తి, శేఖర్, రమేష్, హర్జీత్ సింగ్, అరుణ్, బస్తీ వాసులు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.



# అర్హులంతా సంక్షేమ పథకాల లబ్ధి పొందాలి

### - ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి
### - కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**యాచారం, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి మరింత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి చెప్పారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజాభవన్)లో యాచారం మండలానికి చెందిన 69 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల్ని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి చేతులమీదుగా అందజేశారు. పేదింటి కుమార్తెల వివాహం తల్లిదండ్రులకు భారం కాకూడదనే పేదింటి తల్లిదండ్రులను ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల ద్వారా అండగా నిలుస్తుందని చెప్పారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పేదింటి వివాహాలకు భరోసానిస్తున్నాయని అన్నారు. పేదింటి తల్లిదండ్రులు చెక్కుల్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. నియోజకవర్గంలోని అర్హులైన వారంతా ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని ఉపయోగించుకోవాలన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలన్నదే తన లక్ష్యమని చెప్పారు. కార్యక్రమంలో తహసిల్దార్ అయ్యప్ప, ఎంపీడీవో రాధా రాణి, మండల పార్టీ అధ్యక్షులు నర్సింహ, డీసీసీ అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, మాజీ ప్రజా ప్రతినిధులు, పలువురు నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## చాత్ పూజ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్..





**బోయిన్ పల్లి, అక్టోబర్ 27. (ప్రజాజ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి 119వ డివిజన్‌లోని హస్మత్ పేట్, బోయిని చెరువు బతుకమ్మ కుంటలో బిహార్ అసోసియేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో చాత్ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 119వ డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ కమిటీ సభ్యులతో కలిసి సోమవారం పూజలో పాల్గొన్నారు. బతుకమ్మ కుంట చాత్ పూజ సందర్భంగా బిహారీ సోదరీ సోదరీమణులతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో బిహారీ అసోసియేషన్ అధ్యక్షులు హరి రామ్ సింగ్, ఉత్తం యాదవ్, దీపక్ యాదవ్ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్లకు అండగా బి ఆర్ ఎస్ పార్టీ

### -ప్రజా పాలన, ఇందిరమ్మ రాజ్యంలో ఆటో డ్రైవర్ల జీవితాలు ఆగమైనవి
### -మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే.సబితా ఇంద్రారెడ్డి




**మహేశ్వరం, అక్టోబర్ 27, (ప్రజా జ్యోతి)** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్. కేటీఆర్ ఆదేశానుసారం ఆటో డ్రైవర్లకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఆటో డ్రైవర్ల సమస్యలను తెలుసుకునే కార్యక్రమంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం సోమాజిగూడ డివిజన్‌లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో కలిసి ఆటో డ్రైవర్లకు సంఘీభావంగా ఆటోలో ప్రయాణం చేసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా వారు ఆటో డ్రైవర్లతో ముచ్చటిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేస్తే ఆటో డ్రైవర్ల జీవితాల్లో వెలుగులు ఏమో కానీ జీవితాలు చీకటి అయ్యాయని ఈఎంఐ లు కట్టలేక, ఇంటిని నడపలేక ఆటో డ్రైవర్ల జీవితాలు చాలా దుర్భర స్థితిలో ఉన్నాయి అని అన్నారు. రెండేండ్ల కాంగ్రెస్ పరిపాలన లో కుటుంబాలను పోషించుకోలేక 161 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు వారికీ 5,00,000 ఇస్తామని ప్రభుత్వం అన్నది.. ఇప్పటి వరకు ఓక్కరికి కుడా ఇవ్వలేదని కాంగ్రె పార్టీ వచ్చాక మా జీవితాలు చాలా దుర్భర స్థితిలో ఉన్నాయని ఆటో డ్రైవర్లు అన్నారు అని తెలిపారు. ఆటోలో ప్రయాణం చేస్తూ డ్రైవర్ల కష్టాలు తెలుసుకుంతుంటే కంటికి దుఃఖం వచ్చింది. వారు కుడా దుఃఖంతో వారి బాధలు చెప్పుకున్నారన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు రోజువారి ఖర్చులు పోను వెయ్యి నుండి 1200 సంపాదించే వారమని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రోజు కనీసం 500 కూడా సంపాదించలేకపోతున్నామని ఆటో డ్రైవర్లు వాపోయారు అని తెలిపారు. ఇప్పటికే చాలి చాలని సంపాదన తో ఆటో కార్మికులు ఇబ్బందులు పడుతుంటే చలాన్ల పేరుతొ పోలీసులు ఇబ్బంది పెడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు పథకం తీసుకొచ్చింది దానికి మేము వ్యతిరేకం కాదు కానీ ఆ పథకం తీసుకొచ్చినప్పుడు దానివల్ల ఇతర ఏ వర్గమైనా ఇబ్బందులు పడుతుందా లేదా అనేది ఈ ప్రభుత్వం అంచనా వేయలేకపోయింది అని అన్నారు.,.. పర్యావసానముగా ఆటో డ్రైవర్లు వారి రోజువారి జీవితం గడుపుకోలేని దుర్భర స్థితిలోకి వెళ్లిపోయారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ముంపు కాలనీలకు శాశ్వత పరిష్కారం

## - కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ లోని ముంపు కాలనీలకు శాశ్వత పరిష్కారం చేయాలని బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఈ రోజు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని జలమండలి కార్యాలయంలో జలమండలి మరియు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కురిసిన భారీ వర్షాలతో వినూత్న కాలనీ,గాంధీ నగర్ సౌత్, అఖిలాండేశ్వరి కాలనీ, స్నేహమయి నగర్ కాలనీ,పివిఆర్ కాలనీ తదితర పరిసర కాలనీలో ముంపుకు గురవుతున్నాయని వాటికి శాశ్వత పరిష్కారం కోసం స్ట్రోమ్ వాటర్ డ్రైన్ నిర్మించుకునే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని జిహెచ్ఎంసి మరియు జలమండలి అధికారులు సమన్వయంతో సమస్య పరిష్కారం చేయాలని మరియు ఉన్నత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా సమస్య శాశ్వత పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ సంబంధిత అధికారులతో తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జలమండలి జిఎం బలరాం



రాజు, ఇంజనీరింగ్ విభాగం డి ఈ దామోదర్ రావు, జలమండలి డీజీఎం రాజగోపాల్, ఇంజనీరింగ్ ఏఈ కార్తీక్, జలమండలి మేనేజర్ సత్యనారాయణ, సిరివెన్నెల,మరియు తదితరులు పాల్గొన్నారు

# కనిపించని నాలుగో సింహానికి ప్రత్యక్షరూపం పోలీస్

### హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ హయత్ నగర్ లో ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు



**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి)** పోలీస్ ఈ మాటే అభయం,ఆ పిలుపే నమ్మకం,ఎల్లప్పుడూ సమాజ క్షేమాన్ని కోరే పవిత్ర బాధ్యత పోలీస్,జన హితం కోసం ప్రాణాలు పణంగా పెట్టే కర్తవ్యం పోలీస్,తనకన్నా తన కుటుంబం కన్నా జనం కోసం తపించే తపనే పోలీస్,కర్తవ్య దీక్షలో ప్రాణాలను తృణప్రాయంగా త్యజించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ రాచకొండ కమిషనరేట్ హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, విద్యార్థులు,స్థానిక ప్రజలతో కలసి హయత్ నగర్ ప్రభుత్వ పాఠశాల నుండి గాంధీ విగ్రహం, విజయవాడ జాతీయ రహదారి మీదుగా కెప్టెన్ కుక్ రెస్టారెంట్, పాత హయత్ నగర్ తిరిగి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వరకు పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ భారీగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ వారికి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ నాగరాజుగౌడ్ మాట్లాడుతూ 1959 సంవత్సరంలో అక్టోబర్21 భారత్ చైనా సరిహద్దులో లడక్ అనే ప్రాంతంలో సిఆర్ పిఎఫ్ జవాన్లు విధినిర్వహణలో ఉండగా,ఒక్కసారిగా వందల సంఖ్యలో చైనా దళాలు భారత భూభాగంలోకి చొచ్చుకొని రావడంతో విధి నిర్వహణలో ఉన్న పదిమంది జవానులు తమ చివరి రక్తం బొట్టు వరకు పోరాడి విజయం సాధించారన్నారు. వారి త్యాగాలను నెమరు వేసుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే కంటిమీద కునుకు రానివ్వనిది, శాంతి భద్రతలను కాపాడేది ఎండనక వాననక రాత్రి అనక పగలనకా పండుగలు పబ్బాలకు దూరంగా ఉంటూ ప్రజలకు రక్షణ కల్పించేది రక్షక బటులన్నారు. ప్రజల కోసమే జీవించి ప్రజల కోసమే మరణించే పోలీసుల త్యాగానికి గుర్తింపు అమరవీరుల సంస్మరణ దినోత్సవం అన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో జోరు పెంచిన కాంగ్రెస్ నాయకత్వం

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచార తీరుతెన్నులపై పోలింగ్ బూత్ ఇంఛార్జ్ లతో ఎమ్మెల్యే శ్రీగణేష్ సమావేశం...



**కంటోన్మెంట్, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి)**:జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నికల ప్రచారాన్ని మరింత పటిష్టం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సోమవారం సాయంత్రం కీలక సమావేశం నిర్వహించింది. ?కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, రాష్ట్ర డెయిరీ డెవలప్మెంట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, మరియు కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఇనగాలి వెంకట్రామిరెడ్డి తో కలిసి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ?ఎర్రగడ్డ డివిజన్‌లోని రాజీవ్ నగర్ మరియు కళ్యాణ్ నగర్ ప్రాంతాల పోలింగ్ బూత్ ఇంఛార్జ్ లతో వారు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ?ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న ప్రచార తీరుతెన్నులను వారు సమీక్షించారు. రాబోయే రోజుల్లో చేపట్టవలసిన ప్రణాళికలు, బూత్ స్థాయిలో కార్యకర్తలను సమన్వయం చేయాల్సిన విధానాలు మరియు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఇంఛార్జ్ లకు దిశానిర్దేశం చేశారు. ?నాయకులంతా కలిసికట్టుగా పనిచేసి, అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.





### జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేల బృందం...





**బోయిన్ పల్లి,అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి):**జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నికల ప్రచారం సోమవారం రహ్మత్ నగర్ డివిజన్‌లో ఉధృతంగా జరిగింది. ఈ ప్రచారంలో కీలక నాయకులు పాల్గొని అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కె. చందర్ రావు, వినయ్ భాస్కర్, మర్రి జనార్దన్ రెడ్డి లు ముఖ్యంగా ఈ ప్రచారంలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుమార్తెలు ప్రచారంలో పాల్గొని స్థానిక ప్రజలను కలిసి అభ్యర్థికి ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు. వీరితో పాటు, మాజీ చైర్మన్ బేవరేజెస్ కార్పొరేషన్ గజ్జెల నాగేశ్ , మాజీ చైర్మన్ మార్కెట్ యార్డ్ టి.ఎన్. శ్రీనివాస్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు నరసింహ ముదిరాజ్, పానాస సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డా రియాజ్ ను కలిసిన మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు



**మహేశ్వరం, అక్టోబర్ 27,(ప్రజా జ్యోతి)** రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డా రియాజ్ ను మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు మర్యాదపూర్వకంగా కలిశారు. మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు ఎన్నికైన సందర్భంగా రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డా రియాజ్ కలిసి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. రాష్ట్రంలో ఉన్న గ్రంథాలయ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగారాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డా రియాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలోనూ గ్రంథాలయ లను అభివృద్ధి చేయడం కాంగ్రెస్ పార్టీ కె సాధ్యమవుతుందని అన్నారు. గతంలో గ్రంథాలయాలు అభివృద్ధికి నోచుకోలేక చాలా ఇబ్బందులు జరిగాయని ఆయన అన్నారు. ఇప్పుడు గ్రంథాలయ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎంతగానో కృషి చేస్తుందని మరింత అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న గ్రంథాలయాలను అభివృద్ధితో పాటు పెద్దపీట వేయాలని గ్రంథాలయాల విద్యార్థులకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు.

# ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలి

## - ఏబీవీపీ పరిగి నగర కార్యదర్శి ఎన్.గణేష్ నాయక్



**పరిగి, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి)** :విద్యార్థుల స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్ రాష్ట్ర ప్రభుత్వ వెంటనే విడుదల చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పరిగి నగర కార్యదర్శి ఎన్.గణేష్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగా ణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ రోజురోజుకూ క్షీణిస్తోందని విద్యా శాఖకు మంత్రి లేకపో వడం, పర్యవేక్షణ లోపించడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్లు విడుదల కాకపోవడం వల్ల అనేక మంది విద్యార్థులు మధ్యలోనే చదువు ఆపాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ప్రైవేట్ కాలేజీలు సర్టిఫికెట్లు ఇవ్వక పోవడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్కాలర్షిప్ అనేది ప్రభుత్వ భిక్ష కాదు, విద్యార్థుల హక్కు అని విద్యార్థుల నిధుల విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్లక్ష్య వైఖరిని వెంటనే మార్చుకోవాలని అన్నారు. వీలైనంత తొందరలో విద్యార్థుల అభ్యున్నతి కోసం కేటాయించిన నిధులు వెంటనే విడుదల చేయాలని, లేనియెడల ప్రభుత్వం విద్యార్థుల ఆగ్రహాన్ని ఎదుర్కోక తప్పదని రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు ఉదృతం చేస్తాం అని హెచ్చరించారు. ఏబీవీపీ నాయకులు విద్యా వ్యవస్థ క్షీణతను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరని, విద్యార్థుల హక్కుల కోసం ఎన్ని పోరాటాలైనా చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

# మైసమ్మ ఆలయాన్ని కూల్చివేయకూడదు

## ఎన్కతలలో అడ్డుకున్న గ్రామస్తులు పోలీసుల రంగ ప్రవేశం




**మోమిన్ పేట్ అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి )**అభివృద్ధి పేరుతో మైసమ్మ ఆలయాన్ని కూల్చివేస్తామనడం సరైనది కాదని మోమిన్ పేట్ మండలం, ఎన్కతల గ్రామానికి చెందిన రైతులు మండిపడ్డారు. టీజీఐఐసీ అధికారులు కూల్చివేతకు సిద్ధమవగా సోమవారం రైత ులు పనులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని 198 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో అనాదిగా మైసమ్మ గుడి ఉంద న్నారు. ఇక్కడ కొలువైన మైసమ్మ తల్లిని తరాలుగా కొల ఓస్తున్నట్లు తెలిపారు. ఇక్కడి భూమిని రైతులకు కేటాయించడంతో దశాబ్దాలుగా గ్రామ రైతులు సాగు చేసుకుంటున్నట్లు తెలిపారు. ఇటీవల పారిశ్రామిక అభివృద్ధి కోసం ఈ భూమిని ప్రభుత్వం సేకరించి టీజీఐఐసీకి అప్పగించిందన్నారు. కాగా పరిశ్రమల అభివృద్ధి కోసం పనులు చేపట్టారన్నారు. ఇందులో భాగంగా మైసమ్మ గుడిని తొలగించేందుకు ఐఐసి అధికారులు సిద్ధమయ్యారని అన్నారు. తరాలుగా తాము కొలుస్తున్న అమ్మవారి గుడిని తొలగించడం సరైనది కాదని ఐఐసీ అధికారులకు తెలిపారు. పనులు నిలిపివే యవ లసిందిగా డిమాండ్ చేశారు. దీంతో అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మోమిన్ పేట్ ఎస్ఐ అరవింద్ నేతృత్వంలో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఇరు వర్గాలతో చర్చించి సమస్యను సామరస్య పూర్వకంగా పరిష్కారం చేసుకోవాలని సూచించారు. అభివృద్ధిని గ్రామస్తులు అడ్డుకోకూడదని, ఇదే సమయంలో ప్రజల మనోభావాలను కూడా అధికారులు గౌరవించాలని ఎస్ఐ అరవింద్ అన్నారు.

# తాండూరులో టాస్క్‌ఫోర్స్ దాడులు

## -300క్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టివేత





**తాండూరు అక్టోబర్ 27 ప్రజా జ్యోతి:–** తాండూరు పట్టణ శివారులో అక్రమంగా నిల్వచేసి రేషన్ బియాన్ని వికారాబాద్ జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ శివారులో అక్రమంగా నిల్వ చేసిన సుమారు 300 క్వింటాళ్ళ (పీడీఎస్)రైస్ రేషన్ బియ్యాన్ని సోమవారం రోజు సివిల్ సప్లయ్ అధికారులు, జిల్లా టాస్క్ ఫోర్స్, పోలీసు ముకుమ్మడిగా దాడులు నిర్వహించి పట్టుకున్నారు. టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాణాపూర్ కు చెందిన మహేష్ అనే వ్యక్తి తాండూరు పట్టణ చివర్లోని పాడుబడిన గదులలో అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉంచినట్లు చెప్పారు. బషీర్ మియా తాండకు వెళ్లే సమీపంలో యాసర్ అర్ఫాత్ అనే వ్యక్తికి చెందిన పాలిషింగ్ యూనిట్ వద్ద ఉన్న కదులలో రేషన్ బియ్యం నిల్వ ఉంచినట్లు సమాచారం వచ్చిందన్నారు. బియ్యం నిల్వ ఉంచాడనే విశ్వసనీయ సమాచారం మేరకు.. సివిల్ సప్లయ్ టాస్క్ ఫోర్స్, పోలీసులు అధికారులు సంయుక్తంగా సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 300 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సీజ్ చేశామన్నారు. నిల్వ ఉంచిన మహేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# జిల్లాలో ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం పెంచేలా చర్యలు తీసుకోవాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్





**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)**: జిల్లాలో ఉద్యాన పంటల సాగు విస్తరణ లక్ష్యాలను సాధించి, రైతుల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో అయి ల్ ఫామ్ సాగు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల ఆదాయం పెరిగేలా ప్రతి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ తోటల పెంపక విస్తీర్ణం పెంచడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. జిల్లా లో 2500 ఎకరాలలో పంట సాగు లక్ష్యం గా ఉందని,సాగు కోసం రైతులను గుర్తించి అవగాహన కల్పించాలని, సబ్సిడీలు, అంతర పంటల ఆదాయం, డ్రిప్ రాయితీలు తదితర వివరాలను రైతులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. విజయవంతమైన రైతులను రోల్ మోడల్‌గా చూపించి, బ్యాంకులు, ఉపాధి హామీ పథకం ద్వారా సహకారం అందించాలని తెలిపారు. జిల్లాలో అయిల్ ఫామ్ పంటల సాగు ద్వారా రైతులకు లబ్ధి చేకూరేలా అమలు చేయాలన్నారు. పండ్ల తోటలు, కూరగాయలు, ఆధునిక సాగు పద్ధతులు, కోల్డ్ స్టోరేజ్, ప్రాసెసింగ్ యూనిట్లు తదితర వంటి సదుపాయాలను సమర్థవంతంగా అందించాలన్నారు. తెలంగాణ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా తక్కువ నీటితో అధిక దిగుబడులకై రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతులపై ప్రభుత్వం రాయితీలు అందిస్తోందని తెలిపారు. వర్గాల వారీగా రాయితీలు అందుబాటులో ఉండటంతో, రైతులు సాగు ఖర్చు తగ్గించుకుని ఆదాయం పెంచుకునే అవకాశం ఉందన్నారు. ప్రతి నెలకు ఒకరోజు రైతు వేదికలో మండల స్థాయి అధికారులు సంబంధిత శాఖలతో రైతుల సమావేశాలు నిర్వహించి, పథకాలపై పూర్తి అవగాహన కల్పించడంతో పాటు,రైతులకు లబ్ధి చేకూరేలా గ్రామ స్థాయిలో కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఉద్యాన వన శాఖ అధికారి అయిల్ ఫామ్ పంటల సాగు పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సత్తార్, వ్యవసాయ అధికారి రాజా రత్నం కో ఆపరేటివ్ అధికారి నాగార్జున, చైర్మన్లు, ఉద్యానవన, వ్యవసాయ శాఖ, మండల స్థాయి అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలను తరలించకుండా చూడండి

## మహబూబ్ నగర్ ఎంపీ. డీకే అరుణ కు కెడిపి జేఏసి వినతి



**కోడంగల్ అక్టోబర్ 27 ప్రజా జ్యోతి న్యూస్:** అప్పాయిపల్లిలో ఏర్పాటు చేయనున్న మెడికల్ కళాశాల, పాత కోడంగల్ లో ఏర్పాటు చేయనున్న సమీకృత గురుకులాలు శంకుస్థాపన చేసిన స్థలంలోనే ఏర్పాటు చేయాలని కెడిపి జేఏసీ నాయకులు గంటి సురేష్ కుమార్, ఎరన్ పల్లి శ్రీనివాస్, వెంకట్ రామ్ రెడ్డి, భీమరాజు లు పున్నం చందు లాహోటి ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ ఎంపీ. డీకే. అరుణకు మెమోరండం అందించారు, మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలు ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని కోడంగల్ లోని ఏర్పాటు చేసే విధంగా చూడాలని, కోడంగల్ ప్రాంతానికి విద్య, వైద్యం లేక కొడంగల్ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల ఏర్పాటుతో అభివృద్ధి చెందుతుందని భావిస్తే ఇతర ప్రాంతాలకు తరలించడంతో కొడంగల్ ప్రాంతం వెనుకబాటుకు గురవుతుందని వివరించారు, మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలను తరలించకుండా అప్పాయిపల్లి, పాత కొడంగల్ లోనే ఏర్పాటు చేసే విధంగా చూడాలని కోరారు, ఎంపీ. డీకే. అరుణ స్పందిస్తూ రైతుల దగ్గర మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తామని చెప్పి భూమి తీసుకున్నారో అక్కడే మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలి కదా అన్నారు, కొడంగల్, తాండూరు నియోజకవర్గాలకు మధ్యన ఉండడంతో రెండు నియోజకవర్గ ప్రజలకు అనుకూలంగా ఉంటుందన్నారు, అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ తో ఫోన్ లో మాట్లాడుతూ అప్పాయిపల్లి లో ఏర్పాటు చేస్తామన్న మెడికల్ కళాశాలను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని, అప్పాయి పల్లి రైతులు, కెడిపి జెఏసి నాయకులు వచ్చారని చెప్పగా అక్కడ వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు, అప్పాయిపల్లి నుండి ఎందుకు తరలిస్తున్నారని ఎంపీ కలెక్టర్ కు అడగగా ఎడ్యుకేషన్ హబ్ చేస్తున్నట్లు తెలిపారు, 220 పడకల ఆసుపత్రి మెడికల్ కళాశాల కోసం నిర్మించారు కదా మరల ఎందుకు ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారన్నారు, అప్పాయిపల్లి లోనే కళాశాల ఏర్పాటు చేసే విధంగా చూడాలని కలెక్టర్ కు సూచించారు, కెడిపి జెఏసి నాయకులకు, అప్పాయి పల్లి రైతులకు కళాశాల తరలించకుండా అక్కడే ఏర్పాటు చేసే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో అప్పాయిపల్లి రైతు పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సర్పంచ్ నరసింహ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

## హెల్ప్ ఆల్ సొసైటీ లో పుట్టినరోజు వేడుకలు. పిల్లలకు దుప్పట్ల పంపిణీ.







**మోమిన్ పేట్. అక్టోబర్ 27 ప్రజా జ్యోతి )** మండల పరిధిలో నీ చీమలదరి గ్రామం మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి పుట్టినరోజు వేడుకలు సోమవారం మోమిన్ పేట మండలంలో గల హెల్ప్ ఆల్ సొసైటీ అనాధ ఆశ్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు అనాధ పిల్లలకు దుప్పట్ల పంపిణీ చేశారు ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్ మాట్లాడుతూ.. పేదల పక్షాన ఉండే నాయకుడు మన నరసింహారెడ్డి అన్నారు ఆయన పుట్టినరోజు వేడుకలు అనాధ పిల్లల మధ్య జరపడం ఆనందంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది